బీసీల ఐక్యతను చాటుతాం

చేవెళ్ల గడ్డపై కాసాని గెలుపును ఎవరూ ఆపలేరంటున్న బీసీ సంఘాల నేతలు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని బీసీ సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఎవరెన్ని కుట్రలు చేసినా.. కాసాని గెలుపును ఎవరూ ఆపలేరని నేతలు తేల్చి చెబుతున్నారు. బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని బడుగు, బలహీనవర్గాలు ఈ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోవని వారు పేర్కొంటున్నారు. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న నేతల నోళ్లకు తాళం వేస్తామని హెచ్చరిస్తున్నారు. పార్టీలకతీతంగా కాసాని గెలుపునకు కృషి చేసేలా ప్రతి బీసీ ఓటరును చైతన్యపరుస్తామని చెబుతున్నారు. ఎంతోకాలంగా బీసీల ఐక్యతకు ఎనలేని కృషి చేస్తున్న ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేస్తున్నారు. అటువంటి వ్యక్తిని గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యతను చాటుదామని పిలుపునిస్తున్నారు. **- రంగారెడ్డి, మే 1(నమస్తే తెలంగాణ)**

బీసీ నేతను గెలిపించుకుందాం

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే బీసీల సమస్యల కోసం పోరాటం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడంలేదు. బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. చేవెళ్ల గడ్డపై కాసానికి ఇచ్చిన అవకాశాన్ని బీసీలందరూ వినియోగించుకుని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దాం. **- బండారి దేవేందర్‌యాదవ్, సోలీపేట్(షాబాద్)**

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

లోక్‌సభ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు ద్వారా కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి. బీఆర్ఎస్ తరపున పోటీలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్నది. అలాంటి బీసీ నాయకుడు చేవెళ్లకు ఎంపీగా గెలిస్తే బాగుంటుందని కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా కాసానికి అవకాశం కల్పించారు. **- మంగలి సత్యం, బీసీ నాయకుడు, షాబాద్**

కాసానిని గెలిపించుకుంటాం

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ అభ్యర్థిని గెలుపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో బీసీలు ఏకమై ఇతర వర్గాల నాయకులను నమ్మి గెలిపించుకుంటే ద్రోహం చేశారు. అలా జరుగకుండా ఉండాలంటే బీసీ నాయకుడినే ఎన్నుకోవాలి. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీ నాయకుడికి వచ్చిన చేవెళ్ల ఎంపీ అవకాశాన్ని వదులుకోవద్దు. **- చాకలి లక్ష్మయ్య, ధారూరు**

బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. కాసాని విజయం సాధించేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. ఇప్పుడు మనకు అవకాశం వచ్చింది. **- బాబయ్య, అంపల్లి, ధారూరు మండలం**

బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుందాం

బీసీలను ఎన్నో ఏండ్ల నుంచి అన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయి. తక్కువ జనాభా కలిగిన కులాలు రాజ్యాధికారం చేపడుతున్నాయి. బీసీ నాయకులు రాజకీయాల్లో ఎదగలేకపోతున్నారు. బీసీలకు అవకాశం ఇవ్వకుండా అవమానపరుస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తప్పదు. కాసానికి ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ సముచితస్థానం కల్పించింది. **- చాకలి రాములు, పెద్దేముల్**

బీసీల సత్తా చూపిద్దాం

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల ఐక్యతను చాటుతాం. వచ్చిన అవకాశాన్ని బడుగు వర్గాల ప్రజలు వదులుకోరాదు. ప్రజా సేవ కోసం అహర్నిశలు కృషి చేసే, బీసీల అభివృద్ధికి పాటుపడే మహా నాయకుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్. పార్టీతోపాటు నియోజకవర్గంలోని ముదిరాజ్ బిడ్డలు సంపూర్ణ మద్దతును జ్ఞానేశ్వర్‌కు ఇస్తున్నారు. **- బోయిని నర్సింహులు, పెద్దేముల్**

మా సత్తా చాటుతాం

బీసీ నాయకుడిని గెలిపించి మా సత్తా చాటుతాం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న ఇద్దరు నాయకులు ఎంపీలుగా గెలిచి నియోజకవర్గ సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమయ్యారు. **- మేకల వెంకటేశ్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు, శంషాబాద్**

జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు

బీసీ వర్గాల ప్రతినిధి జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు. 93 కులాల బీసీలను ఏకం చేసిన నాయకుడు బడుగు బలహీన వర్గాల నాయకుడి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి చెందుతుంది. మన ఓట్లు మన నాయకుడికి వేసుకుంటే మంచి మెజార్టీ రావడం ఖాయం. ఎంపీగా జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు. **- ఎల్గని ప్రభాకర్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు, శంషాబాద్**

బీసీ నాయకుడికి మద్దతుగా నిలుస్తాం

బీసీలందరం రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్నచూపు చూస్తూ తమకు ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటున్నారు.

- గంగాధర్, ఇజ్జత్ నగర్ కాలనీ

బీసీల బలమేంటో నిరూపిస్తాం

చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థి పోటీ చేయడం గర్వంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీ బీసీల మద్దతుతోనే అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి బీసీలను చిన్నచూపు చూస్తున్నది. బీసీ ఓటర్లం దరూ మూకుమ్మడిగా కలిసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుదాం. చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసానికి భారీ మెజార్టీని అందించి మన సత్తా ఏంటో నిరూపిద్దాం.

- రాజ్‌కుమార్, గుట్టలబేగంపేట్

బీసీల కోసం పని చేసే నాయకున్ని గెలిపియ్యాలి

ఎన్నో ఏండ్లుగా గత పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా చూడటమే తప్ప రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు కల్పించక బీసీ వర్గాల గతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. దీన్ని బీసీలు సద్వినియోగం చేసుకొని కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

- ముద్దం అనంతయ్య, మాజీ స్కూల్ చైర్మన్, బొంపల్లి, దోమ మండలం

పార్టీలకతీతంగా బీసీలంతా ఏకం కావాలి

బీసీలంతా ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలి. 93 బీసీ కులాల అభ్యున్నతికి నిరంతరాయంగా కృషి చేస్తున్న కాసాని గెలుపునకు కృషి చేస్తాం. నేను ఈ పార్టీలో ఉన్న.. నేను ఆ పార్టీలో ఉన్న అనే భావనను వీడి ఈ ఒక్కసారి మన జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి మనమేంటో నిరూపిద్దాం.

- నిదురం వెంకటయ్యయాదవ్, యువ నాయకుడు, వార్డు మెంబర్, బొంపల్లి

కుర్మ సంఘం మద్దతు కాసానికే..

చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కుర్మ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుంది. కుర్మ సంఘం ఆధ్వర్యంలో కాసాని గెలుపు కోసం కృషి చేస్తాం. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే కుల సంఘాలకు న్యాయం జరుగుతుంది. కుల వృత్తులు, చేతి వృత్తులు కుప్పకూలిన సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ వృత్తులకు జీవం పోశారు. **- కర్రి వెంకటేశ్, కుర్మ సంఘం నాయకుడు, బాలాపూర్ మండలం**

బీసీలు ఐక్యం కావాలి

చేవెళ్ల ఎంపీ ఎన్నిక సంపన్నులు, సామాన్యులకు మధ్య జరుగుతున్న పోటీ. బీసీలు ఒక్కటి కావలసిన సమయం ఇది. చలి చీమలు ఏకమై సర్పాలను చంపినట్టు సామాన్యులు ఏకమై సంపన్నులను కట్టడి చేయాలి. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న వారి నోరు మూతపడాలంటే బీసీలు ఐక్యం కావాలి. **- పి మురళి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు**

పజ్జన్నకు మద్దతుగా ఇంటింటి ప్రచారం..

ఎర్రగడ్డ, మే 1: ఎన్నికల ప్రచార పర్వంలో బీఆర్ఎస్.. ఇతర పార్టీల కన్నా చాలా ముందున్నది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సూచన మేరకు పార్టీ కార్య కర్తలు ఎండ తీవ్రతను సైతం లెక్క చేయకుండా ఇంటింటి ప్రచారం చేస్తూ దూసుకెళ్తున్నారు. ముఖ్యంగా బోరబండ డివిజన్‌లోని అన్ని బస్తీల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటి ప్రచారం కొనసాగుతున్నది. బుధ వారం డివిజన్‌లో పెద్ద కాలనీ అయిన ఎన్ఆర్ఆర్‌పురం సైట్-3 కాలనీలో జరిగిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. వయోవృద్ధులైన మైనార్టీ మహిళలు కూడా స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొనడం గమనార్హం. మైనార్టీలతోపాటు అన్ని వర్గాల ప్రజలు సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగళ్ల పద్మారావుగౌడ్‌కు ఏకపక్షంగా మద్దతు పలకడం విశేషం.

బోరబండ సైట్-3 కాలనీ ప్రచారంలో తిరుపతయ్య, సునీల్, మేరీ, తదితరులు

కేసీఆర్ వంటి సెక్యులర్ నేత దేశంలో మరొకరు లేరని.. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ సభ్యులుండాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని స్థానికంగా ఉంటున్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, విద్యావంతులు, వ్యాపారులు వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో పద్మారావుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని.. ఇతర పార్టీల వాళ్లు చెప్పే వాటిని అసలు పట్టించుకోమని పేర్కొన్నా రు. ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు తిరుపతయ్య, సునీల్, గోపి, అజేయ, మేరీ, భాగ్య, కాంతమ్మ, అష్టల్‌బేగం, శ్రీలక్ష్మి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌ను గెలిపించాలి

బంజారాహిల్స్,మే 1: బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్రనేత, ఖైరతాబాద్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్.శ్రీనివాస్ కోరారు. జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఫిలింనగర్‌లో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లకు సంబంధించిన కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ గుర్తుతో కార్యకర్తల కష్టం తో గెలిచిన నాయకులు తమ స్వార్థం కోసం పార్టీ మారారని, అలాం టి వారికి గుణపాఠం చెప్పడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. నాయకులు వెళ్లినా క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలు మాత్రం పటుదలతో ఉన్నారని పేర్కొన్నారు. సమష్టిగా పనిచేసి తమ బూత్‌ల్లో మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో

జూబ్లీహిల్స్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాస్

బీఆర్ఎస్ నాయకులు విష్ణునాయక్, నర్సింహా, పెరుక కిరణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఢిల్లీ స్థాయిలో ఇక్కడ ప్రజలవాణిని వినిపించేందుకు పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జెల ఆనంద్, శ్రీనివాస్, కన్నా యాదవ్, తేజా చౌదరి, బాసిత్, తదితరులు పాల్గొన్నారు.

- ఖైరతాబాద్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం తప్పదు..

వాంబే కాలనీలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గెలిపించాలని ఓటర్లను కోరుతున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, మే 1: తెలంగాణలో ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వాంబేకాలనీ, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కాసానికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభ్యున్నతి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతు న్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల నాయకుడు కాసానికి ప్రజలు తమ పూర్తి మద్దతు తెలుపుతు న్నారన్నారు. కాసానిని అత్యధిక మెజార్టీతో చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో డి.రమేశ్‌ముదిరాజ్, రఘుయాదవ్, గుమ్మడి కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రైతులకు మరింత చేరువవ్వాలి

రిజిస్ట్రార్ డా.రఘురామిరెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ, మే 01: నూతన సాంకేతికతను రైతులకు చేరవేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. రఘురామిరెడ్డి సూచించారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన విస్తరణ విభాగం , రాష్ట్ర స్థాయి సాంకేతిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్లేందుకు కృషి విజ్ఞాన కేంద్రాలు , ఏరువాక కేంద్రాలు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించేందుకు విస్తరణ శాస్త్రవేత్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించా ల్సిన అవసరముందన్నారు. అంతకు ముందు 2024-25 ఏడాదికి సంబంధించిన టెక్నికల్ రిపోర్టును విస్తరణ సంచాలకులు డా. వి. సుధారాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. విస్తరణ కేంద్రాల ద్వారా చేపడుతున్న వివిధ పథకాలు , కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో 2024- 25 వార్షిక సంవత్సరాల్లో పదవీ విరమణ పొందనున్న శాస్త్రవేత్తలను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ నెల 3న ఎస్ఎల్‌టీపీ నిర్వహించనున్నామన్నారు.

పొగాకును నిషేధిస్తే క్యాన్సర్ రహిత సమాజం

ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ జయలత

ఖైరతాబాద్, మే 1 : పొగాకును నిషేధిస్తే క్యాన్సర్ రహిత సమాజం నిర్మించవచ్చని ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన మాజీ డైరెక్టర్ డాక్టర్ జయలత తెలిపారు. వరల్డ్ నో టొబాక్ డే సందర్భంగా డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్, డాక్టర్ ఒ. నాగేశ్వర్ రావు చారిటబుల్ ట్రస్ట్, సాయం ఆర్గనైజేషన్ సంయుక్తాధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జయలత మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధికి పొగాకుతోపాటు కల్తీ ఆహార సేవనం కారణమవుతున్నాయన్నారు. దీర్ఘకాలికంగా పొగాకు ఉత్పత్తులు సేవించడం వల్ల గతంలో 50-60 ఏండ్ల వయస్సులో క్యాన్సర్‌బారిన పడే వారని, ప్రస్తుత పరిస్థితుల్లో 30-40 ఏండ్ల వయస్సులోపే ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రతి పది మందిలో ముగ్గురు ఈ వ్యాధి బారినపడే అవకాశం ఉందన్నారు. అనంతరం పొగాకు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన కరపత్రాలను నాగేశ్వర్‌రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, గాంధీ దవాఖాన వి శాంత్ర జనరల్ ఫిజీషియన్ ఈఏ అశోక్ కుమార్, సంగారెడ్డి జిల్లా మహేశ్వర వైద్య కళాశాల ఆర్ఎంవో డాక్టర్ మృత్యుం జయరావు, టీఎస్ఆర్టీసీ విశ్రాంత ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ చిట్టిబాబు, సినీ సంగీత దర్శకు డు మోహన్, డాక్టర్ ఓఎన్ రావు చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ భోగరాజుతో కలిసి ఆవిష్కరించారు.

విద్వేషపు రాజకీయాలు చేస్తున్న పార్టీలను ఓడిద్దాం

ఖైరతాబాద్, మే 1 : విద్వేషపు, విభజన రాజకీయాలు చేస్తున్న పార్టీలను ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ పిలుపునిచ్చారు. జాగో తెలంగాణ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ..డబుల్ ఇంజిన్ సర్కారు పేరుతో వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొడుతున్న పార్టీకి బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్లు లక్ష్మీనారాయణ, పద్మజా, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం కార్మికులు పోరాటం చేయాలి

- ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి..
- సీపీఐ జాతీయ నేతలు నారాయణ,అజీజ్‌పాషా
- పలు ప్రాంతాల్లో ఘనంగా మేడే వేడుకలు

మేడే సందర్భంగా నారాయణగూడ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ, సీపీఐ నేతలు

హిమాయత్‌నగర్, మే 1: దేశంలోని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులపై ఉక్కుపాదం మోపుతూ పెట్టుబడిదార్లకు ఊడిగం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని లోక్‌సభ ఎన్నికల్లో గద్దె దించాలని సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించి.. హిమాయత్‌నగర్ నుంచి నారాయణగూడ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ..దేశ సంపదలైన సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కొల్లగొట్టి గత పదేండ్లుగా కార్మికవర్గంపై మోడీ సర్కార్ వేగవంతంగా దాడి చేసిందని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యతతో ముందుకుసాగి హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్‌బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, నాయకులు ఎస్.ఛాయదేవి, బి.వెంకటేశం, ప్రేంపావని, కమతం యాదగిరి, పి.వెంకటయ్య పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో..

మైలార్‌దేవ్‌పల్లి, మే 1: మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, కాటేదాన్‌లోని మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఉత్సవాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి, టి.ఆనంద్, వై.సాయిలు, రాజు, ఆనం ద్ గౌడ్, విజయానంద్‌గౌడ్, సదానందంగౌడ్ పాల్గొన్నారు.

- కాటేదాన్‌లోని డంపింగ్ యార్డు, సీఐటీయూ కార్యాలయం ముందు, తదితర ప్రాంతాల్లో సీఐటీయూ జెండాలను ఎగరవేసి మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రాంమోహన్‌రావు, కురుమయ్య జంగయ్య, భాస్కర్ పాల్గొన్నారు.
- మణికొండ, మే 1: మేడే సందర్భంగా గండిపేట మండలం నార్సింగి చౌరస్తాతో పాటు ఇతర ప్రాంతాల్లో సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేశ్‌లు ఏఐటీయూసీ జెండాలు ఎగరవేశారు.

బంజారాహిల్స్ రోడ్ నం. 2లో..

బంజారాహిల్స్, మే 1: బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని ఇందిరానగర్‌లోని పలు సినీ కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద మేడే సందర్భంగా జెండా ఎగురవేశారు. తెలుగు సినీ ఫిలిం ఫెడరేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా 8గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు. ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్, కార్యదర్శి దొరై, కోశాధికారి రమేశ్ పాల్గొన్నారు.

- శంషాబాద్ రూరల్, మే 1 : శంషాబాద్ పట్టణంలో జరిగిన మేడే వేడుకల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, సీపీఐ మండల కార్యదర్శి నర్ర గిరి, సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు నీటి మల్లేశ్‌లు పాల్గొన్నారు.

ఫిలింనగర్‌లోని ఎఫ్ఎన్‌సీసీలో జరిగిన మే డే వేడుకల్లో సినీ ప్రముఖులు ఆర్.నారాయణ మూర్తి, శ్రీకాంత్, మురళీ మోహన్, అది శేషగిరిరావు, తదితరులు

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్, ఆర్ఓ హేమంత్ కేశవ్ పాటిల్

జూబ్లీ